
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
GHMC hmda Growing Global TS-bPASS
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assessments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

# క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శుక్రవారం 4-7-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్






# సర్పంచుల ..జాడేది?

- స్థానిక ఎన్నికల ఆలస్యంతో వెనుకబడిన గ్రామాల అభివృద్ధి
- అధికమవుతున్న కార్యదర్శుల పని ఒత్తిడి
- ఏకగ్రీవాలకు అందని ప్రోత్సాహార నజరానా
- పోటీ లేనిచోట నోటా నే పోటీ

2లో

# ప్రభుత్వ పాఠశాలలపై కలెక్టర్ నజర్

- నాణ్యమైన విద్యాబోధన చేయాలంటూ ఉపాధ్యాయులకు సూచన
- పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ పంపిణీ సమర్థవంతంగా నిర్వహించాలి: కలెక్టర్ రాహుల్ శర్మ
- అంగన్వాడి కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీ
- చిన్నారుల మాతృతుల ఆరోగ్యంపై పలు సలహాలు సూచనలు

3లో

# ప్రపంచానికి మెకానిక్ కృషి ఎంతగానో అవసరం

**మందమర్రి టౌన్ జూలై 03 క్రైమ్ మిర్రర్:** మందమర్రి పట్టణంలో ప్రపంచ మెకానిక్ దినోత్సవ వేడుకలను పాత బస్టాండ్ ప్రాంతంలో గురువారం మెకానిక్ యూనియన్ ఘనంగా నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా యూనియన్ అధ్యక్షుడు చిరుత మల్లేష్ హాజరై వారి చేతుల మీదుగా జెండా ఆవిష్కరించి మిఠాయిలు పంచిపెట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యంత్రాలు ఇతర సాంకేతిక పరికరాలను సరిచేయడంలో లో నైపుణ్యం కలిగిన మెకానిక్ల కృషిని, ప్రాముఖ్యతను గుర్తించాలని అన్నారు.మెకానిక్స్ డేను జరుపుకోవడం యొక్క ప్రాముఖ్యత మెకానిక్ల పాత్రను గుర్తించడం.వాహనాలు,యంత్రాలు సజావుగా పనిచేయడానికి మెకానిక్ల కృషి ఎంతగానో అవసరం ఉంటుందని మెకానిక్ అనేవాడు లేకుంటే ప్రపంచవ్యాప్తంగా ఫ్యాక్టరీలు మోటార్ వాహనాలు నిలిచిపోయి దేశ ఆర్థిక పరిస్థితి దెబ్బతినే పరిస్థితి ఉంటుందని తెలిపారు.ప్రపంచవ్యాప్తంగా ఉన్న మెకానిక్ల కృషిని గుర్తించి,అభినందించడానికి ఈ రోజున జరుపుకోవడం ఎంతో ముఖ్యమని సూచించారు. మెకానిక్స్ రోజు అనేది సాంకేతిక పరిజ్ఞానం మెకానికల్ నైపుణ్యాల ప్రాముఖ్యతను తెలియజేస్తుంది.సమాజానికి సేవనందించే విధంగా మెకానిక్ సేవలు మన జీవితాలను సులభతరం చేస్తాయిని మన కృషి లేకుండా మనం వాహనాలను లేదా ఇతర యంత్రాలను సరిగ్గా ఉపయోగించలేమని అన్నారు.

# ఇష్టానుసారంగా నరికిన రోడ్డు వెంట చెట్లు.



- విద్యుత్, ఫారెస్ట్ అధికారుల నిర్లక్ష్యమే అందుకు కారణమా..!?
- కరెంట్ తీగల వంకతో చెట్లు అంతమా..!?
- చెట్లు నాటింది అధికారులే, వాటి ఉసురు తీసింది అధికారులే..!?
- తిరిగి చిగురించే అవకాశం లేకుండా ఉసురు తీసిన దుస్థితి.
- మాల్, మర్రిగూడ రోడ్డు వెంట కొట్టిపడేసిన మానుల కుప్పలు.
- అధికార దుర్వినియోగంలో భలైపోయిన చెట్లు.

మర్రిగూడ(క్రైమ్ మిర్రర్): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెట్లు పెంచమని గొంతు చించుకొని మొత్తుకుంటుంటే, మండలంలోని అధికారులు ఇవేమి మాకు సంబంధం లేదనే విధంగా, పెడచెవిన పెడుతున్న తీరుపై మండల వ్యాప్తంగా చర్చనియాంశంగా మారింది. చెట్లను సాదిన పాపానపోనీ అధికారులు, వాటికి ఇష్టం



2లో

# సర్పంచుల...జాడేది?

**క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి:** గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్ పాత్ర ఎంతో కీలకమైనది, గ్రామ పంచాయతీ కార్యకలాపాలను పర్యవేక్షించడం, అభివృద్ధి పనులను ప్లాన్ చేయడం మరియు అమలు చేయడం సర్పంచ్ బాధ్యత.

**కుంటుపడుతున్న గ్రామాభివృద్ధి..**


గ్రామ పంచాయతీ కార్యకలాపాలను పర్యవేక్షించడం, అభివృద్ధి పనులను ప్లాన్ చేయడం మరియు అమలు చేయడం సర్పంచ్ బాధ్యత. అలాంటి బాధ్యత వహించే సర్పంచ్ నేడు గ్రామాల్లో కనిపించడం లేదు ఫలితంగా గ్రామాభివృద్ధి కుంటుపడుతుంది. చట్ట నియమ నిబంధనలకు లోబడి స్థానిక ఎన్నికలు జరగాల్సి ఉంది కానీ ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఎన్నికల షెడ్యూల్ ఇంకా విడుదల కావట్లేదు దీంతో గ్రామాల్లో సర్పంచ్ లేక గ్రామాభివృద్ధి వెనుకబడుతుంది. గ్రామాలకు సర్పంచులు లేక నీటి సమస్యలు పారిశుధ్య సమస్యలు ఎక్కువై ప్రజలు నానా ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొంది.

**గ్రామ పంచాయతీ కార్యదర్శులపై పని భారం**

రోడ్లు, నీటి వనరులు, పారిశుధ్యం వంటి అభివృద్ధి పనులను పర్యవేక్షించడం మరియు నాణ్యతను నిర్ధారించడం, గ్రామసభలను నిర్వహించడం, గ్రామ సమస్యలపై చర్చించడం మరియు నిర్ణయాలు తీసుకోవడం సర్పంచ్ బాధ్యత కానీ ప్రస్తుతం స్థానిక ఎన్నికల ఆలస్యంతో గ్రామ సమస్యల భారం అంత గ్రామ పంచాయతీ కార్యదర్శులపై పడుతుంది. ఎలాంటి వార్డు మెంబర్ల సహకారం లేకుండా గ్రామంలో అభివృద్ధి పనులు చేయడం గ్రామపంచాయతీ కార్యదర్శులకు తలకు మించిన భారం అవుతుంది.

**ప్రోత్సాహకాల పేరుతో ఏకగ్రీవాలు..**

పంచాయతీలను ఏకగ్రీవం చేసుకుంటే ప్రోత్సాహకంగా రూ.10 లక్షల చొప్పున నజారానా అందిస్తామని గత బీఆర్ఎస్ సర్కారు



జనానికి ఆశపెట్టింది. దీంతో ఆ ఫండ్సస్తే గ్రామంలో అభివృద్ధి పనులు చేసుకోవచ్చనే ఆశతో యూత్, మహిళలు, గ్రామ పెద్దలు కలిసి చాలా పంచాయతీలను ఏకగ్రీవం చేసుకున్నారు. 2019 జనవరిలో గ్రామ పంచాయతీలకు ఎన్నికలు ముగియగా, 16 శాతం సర్పంచ్, వార్డు సభ్యులు ఏకగ్రీవమయ్యారు. కానీ గత ప్రభుత్వం ఏ పంచాయతీకి పైసా నిధులు ఇవ్వలేదు. దీంతో ఈసారి ప్రభుత్వం ఏకగ్రీవాలకు నజరానా ప్రకటిస్తుందా? లేదా? అన్నది ఆస్తికరంగా మారింది.

**ఎవరూ పోటీలో లేకుంటే నోటా..**

స్థానిక ఎన్నికల్లో ఈ సారి ఏకగ్రీవాలకు తావులేకుండా ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం ప్లాన్ చేస్తుంది. ఈ మేరకు స్టేట్ఎలక్షన్ కమిషన్ కొత్త ప్రతిపాదనలను రెడీ చేస్తున్నది. 'రైట్ నాట్ టు ఓట్' ప్రకారం అభ్యర్థి నచ్చకుంటే నోటాను ఎంచుకునే హక్కు ఓటరుకు ఉంటుంది. కానీ ఏకగ్రీవాల వల్ల ఈ అవకాశం లేకుండా పోతున్నది. దీనిపై పబ్లిక్ నుంచి ఈసీకి పెద్దసంఖ్యలో ఫిర్యాదులు వస్తున్నా నేపథ్యంలో ఈసి ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు తెలుస్తుంది.



# ఇష్టానుసారంగా నరికిన రోడ్డు వెంట చెట్లు.

(మొదటి పేజీ తరువాయి)

వచ్చినట్లు ఎలా నరికేస్తారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. కరెంట్ తీగల వంకతో, అవసరం లేని విధంగా, దుర్మార్గంగా చెట్లను నరికివెయ్యటం సరికాదంటున్నారు పర్యావరణ ప్రేమికులు. రోడ్డు వెంట వెళ్తుంటే కండ్ల సంబూరంగా కనపడటమే కాదు..ప్రాణ వాయువును అందించే పచ్చని చెట్లను నరకడానికి ఎలా చేతులు వచ్చాయని దుమ్మెత్తి పోస్తున్నారు స్థానికులు. ఏపుగా ఎదిగిన చెట్లను నరకడానికి ఎవరు అనుమతి ఇచ్చారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మానవ జీవితం ఎలానో చెట్ల జీవం అలాంటిదని.. ఇంత నిర్లక్ష్యంగా తనకు సంబంధం లేకుండా, కరెంట్ అధికారులు ఎలా చెట్లను హతం చేస్తారని అడుగుతున్నారు. ఏ పాపం తెలియని పచ్చని చెట్లు.. నేలకు ఒరగటంపై అనేక అనుమానాలు ఉత్పన్నం అవుతున్నాయి. ఫారెస్ట్, విద్యుత్ అధికారులే వాటి ఉసురు తీశారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం చెప్పినట్లు మొక్కలు నాటిన, అధికారులే వాటి జీవం తీస్తున్నారని అంటున్నారు. తిరిగి చిగురించే విధంగా చెట్లను కొట్టివేయటం సరికాదని అంటున్నారు పెద్దలు. ఇక చెట్లు నరికిన ఆరోపణలపై చట్టపరమైన చర్యలు ఎలా తీసుకోనున్నారో చూడాల్సి ఉంది.

# మేకపాల ఉత్పత్తి, విక్రయ కేంద్రాల ఏర్పాటు అవసరం.

**భద్రాద్రి కొత్తగూడెం జులై 03 :** జిల్లాలోని గిరిజన గ్రామాలలో గిరిజనులు మరియు మహిళల వద్ద ఉన్న మేకల సంతతిని అభివృద్ధి చేసి అధిక పాల దిగుబడి సాధించే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ జితేష్ వ పటేల్ పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ జితేష్ వి పాటిల్ కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా పశువైద్య మరియు పశుసంవర్ధక శాఖాధికారి, మండల స్థాయి పశువైద్యాధికారులు, జిల్లా వెటర్నరీ వైద్య సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మేకపాల విశిష్టతను ప్రజలకు తెలియజేయడానికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, మేకపాల నుండి పెరుగు, మజ్జిగ, జున్ను, పన్నీరు, చీజ్ వంటి ఉత్పత్తులను తయారు చేసి వినియోగించే పద్ధతులపై గిరిజనులు మరియు మహిళలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని సూచించారు. అదేవిధంగా, మేకపాలను ప్రోత్సహించడం ద్వారా మేకలు అడవుల్లో లభించే ఆకులు, చెట్లు మేతగా తీసుకోవడం వలన అడవులను రక్షించవచ్చని, అడవులు మనలను రక్షిస్తాయని కలెక్టర్ తెలిపారు. మేకల మేత కోసం అవసరమైన మొక్కలను నాటడం ద్వారా అడవుల అభివృద్ధి జరగగలదని, దీని వల్ల గిరిజనులు, మహిళలు, సమాజం మొత్తానికి లాభం చేకూరుతుందని వివరించారు. జిల్లా ప్రజలకు ఆరోగ్యకరమైన మేకపాలను అందించడానికి ప్రత్యేకంగా మేకపాల విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేయాలని, వీటి మార్కెటింగ్ ద్వారా గిరిజనులు మరియు మహిళల ఆర్థిక స్థితి మెరుగుపడుతుందని కలెక్టర్



తెలిపారు. ఇకపై గిరిజనులు మరియు మహిళలను బాతులు, కౌజు పిట్టల పెంపకంపై కూడా ప్రోత్సహించడానికి తగిన ఏర్పాట్లు చేయాలని, ఈ చర్యల ద్వారా ఆదివాసీ కుటుంబాలు మరియు మహిళలు ఆర్థికంగా లాభపడడమే కాకుండా ఆరోగ్యకరమైన ఆహారం పొందగలరని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో డాక్టర్ ఎం. వెంకటేశ్వర్లు, జిల్లా పశువైద్య మరియు పశుసంవర్ధక శాఖాధికారి, మండల స్థాయి పశువైద్యాధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సూరారం అంబేద్కర్ భవన్ లో దరువు అంజన్నను ఘనంగా సన్మానించిన దళిత సంఘాల ఐక్య వేదిక కమిటీ

**ప్రభుత్వానికి నిబద్ధుడనై పనిచేస్తా - దరువు అంజన్న**

**కుత్బుల్లాపూర్, జులై 03(క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారుడు, ప్రజా సేవకుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు దరువు అంజన్న ను సాంస్కృతిక శాఖ సలహాదారునిగా నియమించడం పట్ల పలు ప్రజాసంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. ఈ సందర్భంగా దరువు అంజన్నను శాలువాతో సత్కరించి ఆయన చేసిన సేవలను మునుముందు చేయబోయే సేవలను గుర్తు చేశారు. గత ప్రభుత్వం ఉద్యమకారులను పట్టించుకోకపోయినా కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఉద్యమకారులను ప్రజా కళాకారులను గుర్తించడం హర్షించదగ్గ విషయమని అన్నారు. సూరారం అంబేద్కర్ భవన్ లో డా"బీఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రావు విగ్రహ ప్రాంగణంలో దళిత సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల ఐక్య వేదిక కమిటీ చైర్మన్ డా"అవిజే జేమ్స్, డా" బుధాల అమర్ బాబు, కార్యదర్శి అనుమకొండ ప్రేమ్ కుమార్, మరియు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు బూరు రవి, కోశాధికారి మట్ట నర్సింహులు, భవన పరి రక్షణ కమిటీ చైర్మన్ కాటం దేవయ్య,ఆర్పీఐ ఇంచార్జ్ బాన్సువాడ సాంబ,కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కరించడమే నా లక్ష్యం

- వనపర్తి మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీ గా మారుద్దాం
- రూ.234 కోట్ల తో నియోజకవర్గం అభివృద్ధికి కంకణ బద్దులమై పనిచేస్తున్నాం

**వనపర్తి క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** పజల సమస్యల పరిష్కారం కోసమే మార్నింగ్ వాక్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి రెడ్డి అన్నారు.గురువారం ఉదయం ఎమ్మెల్యే మేఘారెడ్డి,ఆర్డీవో తాశీల్దార్ మున్సిపల్ కమిషనర్ తో కలిసి వనపర్తి జిల్లా కేంద్రంలోని వివేకానంద చౌరస్తా నుండి రామాలయం వరకు మార్నింగ్ వాక్ నిర్వహించారు వ్యాపార,వాణిజ్య, సముదాయ యజమానులను అడిగి సమస్యలను తెలుసుకున్నారు. వీధి వ్యాపారులను అడుగడుగునా పలకరిస్తూ సమస్యలు ఏమైనా ఉంటే తెలుపాలని అడిగారు ఈసందర్భంగా అయన మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గం అభివృద్ధి కి అవసరమైన రూ.234 కోట్ల ప్రణాళికల నివేదికలను సిఎం దృష్టి కి తీసుకెళ్లామని తెలిపారు.మూడు సంవత్సరాల వ్యవదిలో ఒక్కొక్కటిగా సమస్యలను పరిష్కరిస్తూ వనపర్తి మునివిపాలిటీని రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీ గా మారుస్తామన్నారు.వనపర్తి జిల్లా కేంద్రంలో రోడ్డు విస్తరణ పనులకు ప్రజలు,వ్యాపారం,వాణిజ్య సముదాయాల యజమానులు సహకరించాలని కోరారు.మూడు నెలలో రూ.50 కోట్లతో 20 సీసీ రోడ్డు పనులను పూర్తి చేసి చరిత్ర సృష్టించామన్నారు.హిందూ స్మశానా వాటిక,రోడ్లు,మంచినీటి



సరఫరా,డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారుద. ఈ కార్యక్రమం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, పట్టణ మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, ఆర్డీవో సుబ్రహ్మణ్యం,తాశీల్దార్ రమేష్ రెడ్డి,మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వర్లు,మున్సిపల్ సిబ్బంది,అర్.అండ్ బీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలపై కలెక్టర్ నజర్

- నాణ్యమైన విద్యాబోధన చేయాలంటూ ఉపాధ్యాయులకు సూచన
- పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ పంపిణీ సమర్థవంతంగా నిర్వహించాలి: కలెక్టర్ రాహుల్ శర్మ
- అంగన్వాడి కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీ
- చిన్నారుల మాతృతుల ఆరోగ్యంపై పలు సలహాలు సూచనలు

**క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి:** ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యా బోధన అందించేందుకు ఉపాధ్యాయులు, విద్యా శాఖ అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు. బుధవారం ఆయన భూపాలపల్లి మండలంలోని ఎస్.ఎన్.కొత్తపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి పాఠాలు చదివించారు. విద్యార్థుల్లో చదువుపట్ల ఆసక్తి పెరిగేలా, అభ్యసనా సామర్థ్యాలు మెరుగయ్యేలా ఉపాధ్యాయులు తగిన చర్యలు తీసుకోవాలని, ఇందుకోసం అదనపు సమయం కేటాయించాలని సూచించారు. పాఠశాలల్లో విద్యార్థుల నమోదు తక్కువగా ఉండటాన్ని గమనించిన కలెక్టర్, పిల్లలను చేర్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ఐదవ తరగతిలో నలుగురు విద్యార్థులు ప్రైవేట్ పాఠశాల నుండి ప్రభుత్వ పాఠశాలలో చేరిన సందర్భంగా ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల్లో వ్యత్యాసం ఏంటని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలో మంచిగా విద్యాబ్యాసం జరుగుతుందని, ఉపాధ్యాయులు మంచిగా పాఠాలు భోదిస్తున్నారని తెలుపుగా విద్యార్థులను అభినందించారు. పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ పంపిణీ స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు పూర్తి సంఖ్యలో పుస్తకాలు అందేలా



చూడాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్, కేంద్రంలో చిన్నారుల నమోదు సంఖ్య, గర్భిణీలు, బాలింతలకు అందిస్తున్న పౌష్టికాహారం వివరాలను అంగన్ వాడి టీచర్ ను అడిగి తెలుసుకున్నారు. చిన్నారుల ఆరోగ్యం, మాతృ ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, అంగన్వాడి కార్యకర్తలు నిరంతరం పర్యవేక్షణ చేస్తూ ఆరోగ్య సమసమాజానికి కృషి చేయాలని సూచించారు. అంగన్ వాడి నుండే బాల్యం బలోపేతం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ రాజేందర్, ఎంపిడిఓ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీళ్ల కోసం పరిగి ఎంపీడీవో ఆఫీసు ముందు బైఠాయించిన బర్కత్ పల్లి గ్రామస్థులు

**గ్రామస్థుల వినతి పత్రం తీసుకునే అధికారులు కూడా లేరు.**

**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: వికారాబాద్ జిల్లా** పరిగి మండలం బర్కత్ పల్లి గ్రామంలో త్రాగు నీళ్లు లేక గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. గురువారం పరిగి మండల అభివృద్ధి కార్యాలయం ముందు బైఠాయించి బర్కత్ పల్లి గ్రామస్థులు తన బాధను మీడియాకు తెలిపారు, కార్యాలయంలో అధికారులు ఎవరు పట్టించుకోక పోవడంతో,వినతి పత్రం రాసి గ్రామస్థులంత సంతకాలు చేసి ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేశారు, గ్రామంలో త్రాగునీరు లేక ప్రజలందరూ ఇబ్బందులు పడుతుంటే మా బాధ పట్టించుకునే నాధుడే లేదు అని,గ్రామస్థులు తెలిపారు.




## ఎమ్మార్పీఎస్ జూలై 7న ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

- ఎమ్మార్పీఎస్ వికారాబాద్ జిల్లా ఇన్చార్జి గట్టగల్ల ప్రశాంత్ మాదిగ, చౌడపూర్ మండల ఇన్చార్జి గజ్జల ప్రవీణ్ మాదిగ



**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** జులై 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని చౌడపూర్ మండలంలోని అన్ని గ్రామాలలో ఘనంగా నిర్వహించాలని ఎమ్మార్పీఎస్ వికారాబాద్ జిల్లా ఇంచార్జ్ రాష్ట్ర కార్యదర్శి గట్టగల్ల ప్రశాంత్ మాదిగ, చౌడపూరు మండల ఇన్చార్జి గజ్జల ప్రవీణ్ మాదిగ సూచించారు. గురువార చౌడపూరు మండలం ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మొగులయ్య మాదిగ అధ్యక్షతన ఎమ్మార్పీఎస్ మండల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత గౌరవ శ్రీ మంద కృష్ణ మాదిగ 30 సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణ గురించి అలుపెరుగని పోరాటం చేసిన ఫలితమే వర్గీకరణ సాధించుకున్నామని అన్నారు. మందకృష్ణ మాదిగ దండోరా ఉద్యమ సమయంలో గుండె జబ్బుల పిల్లల కోసం వికలాంగుల పెన్షన్ల కోసం వృద్ధుల పెంచల కోసం రేషన్ కోట పెంపు కోసం నిరుపేదలకు ఆరోగ్యశ్రీ అటువంటి అద్భుతమైన సంక్షేమ పథకాలు ప్రజలకు అందాలని పోరాటం చేశారని వారు తెలిపారు.అందుకే జులై 7న ఆయన యొక్క జన్మదిన సందర్భంగా ప్రతి గ్రామాల్లో ఉన్న అన్ని వర్గాల ప్రజలను ఆహ్వానించి ఎమ్మార్పీఎస్ జెండాను ఎగురవేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో చౌడపూర్ మండల అంబేద్కర్ సంఘాల అధ్యక్షుడు పరిగి అశోక్, మండల ప్రధాన కార్యదర్శి కోస్గి శివ కుమార్, ఎమ్మార్పీఎస్ చౌడపూర్ మండల అధ్యక్షుడు మొగులయ్య,ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షుడు గోవర్ధన్, మందపాల్ అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు శివకుమార్ యాదయ్య అనంతయ్య హుస్సేన్ సుధీర్ ఎమ్మార్పీఎస్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## బిజెపి పార్టీ రాష్ట్ర నూతన అధ్యక్షులు రాంచందర్ రావు కు శుభాకాంక్షలు తెలిపిన బిజెపి పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ మారుతీ కిరణ్ బూనేటి



**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** బిజెపి పార్టీ తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ రాంచందర్ రావు ను హైదరాబాద్ తార్నాకలోని వారి స్వగృహంలో బిజెపి పార్టీ పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ మారుతి కిరణ్ గునేటి, బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాదరావు,కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ రామచంద్రయ్య, బిజెపి పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కేశవులు,బిజెపి పార్టీ పరిగి అసెంబ్లీ కన్వీనర్ ఉగ్రనరసింహ,పరిగి పట్టణ బాలకృష్ణ రెడ్డి , బిజెపి పార్టీ చౌడపూర్ మండల్ అధ్యక్షులు శ్రీనివాస్, బిజెపి పార్టీ మహమ్మదాబాద్ మండల అధ్యక్షులు నరసింహ, బిజెపి పార్టీ కుల్కచర్ల మండల మండల అధ్యక్షులు గుండాల వెంకటయ్య,గండీడ్ మండల అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, పరిగి మండల అధ్యక్షురాలు శ్రీమతి అనసూయ శ్యాంసుందర్, కుల్కచర్ల మండల ప్రధాన కార్యదర్శి పోమాల నరేష్, తదితరులు పాల్గొనడం జరిగింది.



## మహమ్మద్ తాజుద్దీన్ కుటుంబాన్ని పరామర్శించిన పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి

**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: వికారాబాద్ జిల్లా:** పరిగి మున్సిపల్ పరిధిలోని ఎర్రగడ్డపల్లి ఆరవ వార్డు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు మహమ్మద్ తాజుద్దీన్ విద్యుత్ షాక్ తో ఆదివారం మరణించడం జరిగింది.ఆరోజు పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అందుబాటులో లేనందున గురువారం వారి ఇంటికి వెళ్లి తాజుద్దీన్ గారి కుటుంబాన్ని పరామర్శించి అధైర్యపడవద్దు అండగా ఉంటామని ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్ ఇసుబ్,మాజీ కౌన్సిలర్ తాహేర్, పరిగి జేఏసీ నాయకులు రవి,గౌస్ పాషా, కలిల్ భాయ్,తదితరులు పాల్గొన్నారు.

## అకస్మాత్తుగా మృతి చెందిన రైతు

**చిట్యాల క్రైమ్ మిర్రర్:**చిట్యాల మండలం నేరడ గ్రామనికి చెందిన వడ్డేపల్లి సైదులు వ్యవసాయ పనిలో భాగంగా పొలంలో పని చేస్తుండగా అకస్మాత్తుగా మూర్చ వచ్చి పొలంలో బుదదలో పడి ఊపిరాడక అక్కడికక్కడే మరణించాడు మృతుడి భార్య సుజాత ఫిర్యాదు మేరకు చిట్యాల పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నల్లగొండ గవర్నమెంట్ హాస్పిటల్ కు తరలించినట్లు ఎస్సై రవికుమార్ తెలిపారు



# ఈ నెల 9న దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న సార్వత్రిక సమ్మెను, గ్రామీణ నిరసనలను జయప్రదం చేయండి

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ**



**భువనగిరి, జూలై 03(క్రైమ్ మిర్రర్):** ఈనెల 9 దేశవ్యాప్తంగా కార్మిక, కర్షక, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సార్వత్రిక సమ్మెను, గ్రామీణ ప్రాంతాల్లో నిరసన కార్యక్రమాలలో కార్మికులు, కర్షకులు, వ్యవసాయ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు. గురువారం సుందరయ్య భవన్ భువనగిరిలో జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి అధ్యక్షత జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఆఫీసు బేరర్స్ సమావేశంలో నర్సింహ పాల్గొని మాట్లాడుతూ దేశంలో వ్యవసాయ కార్మికుల, గ్రామీణ పేదల శ్రమను కార్పొరేట్ శక్తుల లాభాల కోసం పాలకులు తాకట్టు పెడుతున్నారని విమర్శించారు. 2014 నుండి అధికారంలో ఉన్న మోదీ ప్రభుత్వం పరిశ్రమలతో పాటు, వ్యవసాయ రంగంలోను అనేక ప్రతికూలమైన విధానాలను అమలు చేస్తోందని అన్నారు. కోవిడ్ సమయంలో ప్రవేశపెట్టిన మూడు వ్యవసాయ చట్టాలు, కార్మిక కోడ్‌లు వంటి చర్యలు ప్రజా వ్యతిరేకమైనవని అన్నారు. చరిత్రాత్మక ఉద్యమంతో వాటిని మోదీ ప్రభుత్వం పక్కనపెట్టి దొడ్డిదారిన మరోరూపంలో అమలకు పూనుకుంటుందని విమర్శించారు. కార్మిక కోడ్‌లు ద్వారా కార్మికుల హక్కులు కాలరాసి, పారిశ్రామిక యజమానులకు అధికారాలు ఇవ్వడానికి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం పటిష్టం చేయడానికి బదులు నిధులు తగ్గిస్తూ ఉపాధి హామీని ఉరితీస్తున్నారని అన్నారు. పని దినాలను 200కి పెంచాలన్న డిమాండ్‌ను పట్టించుకోవటం లేదని, రోజు కూలీ రూ.600 గా నిర్ణయించాలనె డిమాండ్ మోదీ ప్రభుత్వానికి చెవిటి వాడి ముందు శంఖం ఊదదినట్లు ఉందని అన్నారు. పార్లమెంట్ స్టాండింగ్ కమిటీనే సంవత్సరానికి 150 రోజులు పని కల్పించాలని, వేతనం పెంచాలని, ఆధార్ అనుసంధానం తప్పనిసరి వద్దు అని చెప్పిన మోదీ సర్కార్ వీటిని పట్టించుకోవడంలేదని విమర్శించారు.గ్రామీణ ఉపాధి, ఆహార భద్రత, గృహ హక్కు, విద్యుత్ ప్రైవేటీకరణ వ్యతిరేకత, దళిత, ఆదివాసీ, మహిళా హక్కులు, కౌలురైతులకు గుర్తింపు, మద్దతు ధరకై కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలనే డిమాండ్లతో నిర్వహిస్తున్న సమ్మెలో, గ్రామీణ నిరసన కార్యక్రమాలలో అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని జయప్రదం చేయాలని నర్సింహ కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు జెల్లెల పెంటయ్య, గంగాదేవి సైదులు, రాచకొండ రాములమ్మ, జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య, జూకంటి పౌలు, జిల్లా సహాయ కార్యదర్శులు సిరుపంగి స్వామి, గుంటోజి శ్రీనివాసాచారి, సల్లూరి కుమార్, కూకుట్ల చొక్కాకుమారి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ రాష్ట్ర నూతన అధ్యక్షులు రాంచందర్ రావుకు శుభాకాంక్షలు తెలిపిన బిజెపి పరిగి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు

**పరిగి రూరల్,జూలై 03:** బిజెపి పార్టీ తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ రాంచందర్ రావు ను హైదరాబాద్ తార్నాకలోని వారి స్వగృహంలో బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాదరావు, బిజెపి కార్యకర్తలతో కలిసి షాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ రామచంద్రయ్యజిల్లా టెలికం అడ్వైజరీ కమిటీ బోర్డు మెంబర్ పెంటయ్య గుప్తా, బిజెపి పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కేశవులు,బిజెపి పార్టీ పరిగి అసెంబ్లీ కన్వీనర్ ఉగ్రనరసింహ,పరిగి పట్టణ బాలకృష్ణ రెడ్డి , బిజెపి పార్టీ చౌడపూర్ మండల్ అధ్యక్షులు శ్రీనివాస్, బిజెపి పార్టీ మహమ్మదాబాద్ మండల అధ్యక్షులు నరసింహ, బిజెపి పార్టీ కుల్కచర్ల మండల మండల అధ్యక్షులు గుండాల వెంకటయ్య,గండీడ్ మండల అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి,



పరిగి మండల అధ్యక్షురాలు అనసూయ శ్యాంసుందర్, కుల్కచర్ల మండల ప్రధాన కార్యదర్శి పోమాల నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# అత్తను చంపిన అల్లుడు

**కాపు కాసి కమ్మ కత్తితో నరికి చంపిన అల్లుడు**



**పిట్లం క్రైమ్ మిర్రర్ :** కామారెడ్డి జిల్లా పిట్లం మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో గురువారం అత్తను అల్లుడు చంపిన ఘటన చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం....గ్రామానికి చెందిన జోన్నా లక్ష్మి(43) ఆమె అల్లుడు బాగా రాజు కు పండించిన జొన్న పంట డబ్బుల గురించి ఈరోజు ఉదయం గొడవ జరిగిందని,గ్రామస్తులు సర్ది చెప్పడంతో వెళ్లిపోయిన బాగా రాజు ఆమె అత్త జొన్న లక్ష్మి మధ్యాహ్నం పాఠశాలలో వంట చేసి తిరిగి వస్తున్న క్రమంలో కాపు కాసిన ఆమె అల్లుడు బాగారాజు కమ్మ కత్తితో దాడి చేసి చంపేశాడని స్థానికులు తెలిపారు.అప్పటికే ఆమె మృతి చెందడంతో,స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు.ఇలాంటి గొడవలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.సంఘటన స్థలానికి చేరుకున్న బాన్సువాడ డి.ఎస్.పి విట్టల్ రెడ్డి మృతదేహాన్ని పరిశీలించారు.హత్య చేసిన తీరును పరిశీలించారు.పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని బాన్సువాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.డీఎస్పీ వెంట బాన్సువాడ రూరల్ సీఐ రాజేష్,పిట్లం ఎస్సై రాజు,పోలీస్ సిబ్బంది ఉన్నారు.



## కస్తూర్బా ,గురుకుల పాఠశాలలు ఆకస్మిక తనిఖీ

**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** మునుగోడు మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల పాఠశాల,మహాత్మా జ్యోతిబా పూలే బాలికల పాఠశాల ను జిల్లా పంచాయతీ అధికారి, మండల స్పెషల్ అధికారి కే వెంకటయ్య ఎంపీడీవో విజయభాస్కర్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు.. వంటశాలను, స్టోర్ రూములను పరిశీలించారు.. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని అన్నారు... ఎంపీఓ స్వరూపారాణి,పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఒకటో వార్డులో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి

**బిజెపి పట్టణ అధ్యక్షుడు గన్నోజు బాబీ దేవ్**

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డులో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కల్వకుర్తి బిజెపి పట్టణ అధ్యక్షుడు గన్నోజు బాబీ దేవ్ అన్నారు. గురువారం స్థానిక నాయకులతో కలిసి ఆయన ఒకటో వార్డులో పర్యటించారు. వార్డులో నివాసం ఉంటున్న ప్రజలను కలిసి అక్కడ వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. హైదరాబాద్ రోడ్డు నుంచి బచ్ పన్ స్కూల్ కు వెళ్లే దారిలో గంగాధర్ ఇంటి వరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణం చేపట్టాలన్నారు. 15 సంవత్సరాలుగా ఇండ్ల నిర్మాణం అయినప్పటికీ మురికి కాలువల నిర్మాణం జరగలేదని, తక్షణమే మురుగు కాల్వల నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. వార్డులో బచ్పన్ స్కూల్ ముందు ఉన్న ఇండ్ల మధ్యలోకి వర్షపు నీరు, మురికి నీరు నిలుస్తున్నాయన్నారు. దీంతో పాములు, జీవరాసులు ఇండ్లలోకి వస్తున్నాయని దీంతో అక్కడి ప్రజలు ప్రాణాలు అరచేతులు పెట్టుకొని గడపాల్సి వస్తుంది అన్నారు. ఒకటో వార్డులో గల వాసవి రైస్ మిల్ ముందు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైపులు వృధాగా ఉన్నాయని, తక్షణమే అక్కడ డ్రైనేజీ పనులు ప్రారంభించాలని కోరుతూ బిజెపి నాయకులు మున్సిపల్ ఏఈఈ కి వినతి పత్రం అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గుర్రాల రాంభూపాల్ రెడ్డి, నరెడ్ల శేఖర్ రెడ్డి, కృష్ణ గౌడ్, గంగాధర్, పట్టణ ప్రధాన కార్యదర్శి నాప శివ, కాలనీ వాసులు పాల్గొన్నారు.





# బాలల హకులను పరిరక్షించాలి..

**బాలల హకుల పరిరక్షణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి ఆదేశించారు.**






**వనపర్తి క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** గురువారం రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు కంచర్ల వందన గౌడ్, మరిపల్లి చందన, బి. అపర్ణ, గోగుల సరిత, ప్రేమలత అగర్వాల్, బి. వచన్ కుమార్ సభ్యులతో కలిసి వనపర్తి జిల్లాలో పర్యటించి బాలల హక్కుల పరిరక్షణ విధివిధానాలను పరిశీలించారు. శ్రీరంగాపూర్ గ్రామంలో అంగన్వాడి కేంద్రాన్ని, వనపర్తి పట్టణంలో బాల సంరక్షణ కేంద్రాన్ని, బాలికల ఉన్నత పాఠశాలను కమిషన్ సభ్యులు తనిఖీ చేశారు. అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ తో కలిసి లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో బాలల హక్కుల పరిరక్షణ పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుట్టినప్పటి నుండి ఆరు సంవత్సరాల వయస్సు వరకు పిల్లలకు పౌష్టికాహారం అందించి ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత స్త్రీ శిశు సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ పై ఉందన్నారు. పిల్లలకు ఆరోగ్య లోపాలు ఉంటే ముందుగానే గుర్తించి ఎన్ ఆర్.సి కేంద్రంలో వైద్య పరీక్షలు చేయించి సరైన పౌష్టికాహారం, వైద్యం అందించి ఆరోగ్యవంతులుగా చేయాలన్నారు. అదేవిధంగా పిల్లలు ఏదైనా వైకల్యంతో ఉంటే ముందుగానే డి.ఎస్.టి పరీక్షలు నిర్వహించి ఫిజియో థెరపీ, స్పీచ్ థెరపీ వంటి వైద్యం చేయించి ఆరు సంవత్సరాల లోపే వైకల్యాన్ని సరిదిద్దే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో నమోదు అయిన పోక్సో కేసులు, బాల్య వివాహాల కేసులు, బాల కార్మికుల కేసుల వివరాలు సంబంధిత శాఖల నుండి అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా పోలీస్ శాఖ బాలల హక్కుల పరిరక్షణ, వారి ఆరోగ్యం పై చాలా మంచి కార్యక్రమాలు చేపడుతున్నారని అభినందించారు. ఆపరేషన్ ముస్కాన్, ఆపరేషన్ స్మైల్ సమన్వయంతో నిర్వహించడమే కాకుండా యజమానుల పై జరిమానాలు విధించాలని సూచించారు. బాల్య వివాహాలు జరిగితే బాధ్యులందరి పై కేసులు చేసి బాల్య వివాహాలు నిరోధించాల్సిన బాధ్యత పంచాయతీ సెక్రెటరీ తీసుకోవాలని సూచించారు. చాలా ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా క్రీడా ప్రాంగణం ఉండదని, కనీస మౌలిక వసతులు లేకుండా జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తున్న ప్రైవేట్ పాఠశాలల పై చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యా శాఖ అధికారిని ఆదేశించారు.ఈ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ జిల్లాలో బాల్య వివాహాలు అరికట్టేందుకు 10వ తరగతి ఉత్తీర్ణత పొందిన ప్రతి అమ్మాయిని జూనియర్ కళాశాలలో చేర్పించే బాధ్యతను ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుల పై పెట్టడం జరిగిందన్నారు. అనాథ పిల్లలకు మెరుగైన విద్యనందించడమే కాకుండా వారికి ఆరోగ్య శ్రీ కార్డులు జారీ చేసేందుకు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ మాట్లాడుతూ జిల్లాలో బాల్య వివాహాలు జరిగితే ఖచ్చితంగా కేసు బుక్ చేసి చార్జి షీట్ నమోదు చేయడం జరుగుతుందన్నారు. అనంతరం జిల్లాలో ఉత్తమ మార్కులు పొందిన అనాథ పిల్లలకు మెమెంటో, ప్రశంసా పత్రాలు అందజేశారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి, డి.సి.పి.ఓ రాంబాబు, కమిషన్ సభ్యులు కంచర్ల వందన గౌడ్, మరిపల్లి చందన, బి. అపర్ణ, గోగుల సరిత, ప్రేమలత అగర్వాల్, బి. వచన్ కుమార్, జిల్లా అధికారులు, పోలీస్ అధికారులు, జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది, స్వచ్ఛంద సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ నూతన మండల కమిటీ ఎన్నిక

**మండల అధ్యక్షుడిగా పెరుమాల్ల రాజీవ్**

**ప్రధాన కార్యదర్శిగ బుడిగపాక లింగస్వామి**



**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** మునుగోడు మండల కేంద్రంలో జరిగిన గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ సభలో నూతన మండల కమిటీ ఎన్నుకోవడం జరిగింది.. మండల అధ్యక్షుడిగా పెరుమాల్ల రాజీవ్,ప్రధాన కార్యదర్శిగా బుడిగపాక లింగస్వామి లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. వీరితోపాటు మండల కమిటీ సభ్యులను ఎన్నుకొన్నారు..గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలపై పోరాడుతానని, ప్రభుత్వంపై తమ హక్కుల కోసం పోరాడుతామని అన్నారు.. సిఐటీయూ మండల కన్వీనర్ వరికుప్పల ముత్యాలు, లింగయ్య యాదవ్, దశరథ,లక్ష్మయ్య, అండాలు,అరుణ,దపెద్దమ్మ, మండల గ్రామ పంచాయతీ కార్మికులు నాయకులు పాల్గొన్నారు..

# మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా విద్యార్థులు సన్నద్ధం కావాలి

**టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘువేందర్ రెడ్డి**

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** సమాజంలో రోజురోజుకు జరుగుతున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థులు తమ సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘువేందర్ రెడ్డి సూచించారు. కల్వకుర్తి నియోజకవర్గం పరిధిలోని వెల్దండ మండల తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాలికల పాటశాల విద్యార్థినిలకు సుంకిరెడ్డి రాఘువేంద్ర రెడ్డి లాప్ టాప్ లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మారుతున్న డిజిటల్ ప్రపంచంతో పోటీపడేలా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను సన్నద్ధం చేసేందుకై తన వంతు సహకారంగా ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలకు 8 ఉచిత ల్యాప్టాప్ ల పంపిణీ చేసినట్లు చెప్పారు. వారికి కావాల్సిన సదుపాయాలను కల్పించి, వారిలోని ప్రతిభను ప్రోత్సహించి, వారిలోని సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంచుకోవాడానికి తన వంతు ప్రయత్నంగా ల్యాప్టాప్ లను అందజేస్తున్నాని, డిజిటల్ యుగంలో విద్యార్థులు మరింత సమగ్రమైన, మెరుగైన విద్యను పొందడానికి డిజిటల్ అండ్ కంప్యూటర్ తరగతులు సహాయపడుతాయని, విద్యార్థులు కంప్యూటర్ కోడింగ్ లాంటి తదితర కొత్త విషయాలపై పాఠశాల దశలోనే అవగాహన కల్పించాలని తెలిపారు. కార్పొరేట్ విద్యాలయాలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు ముందుకు సాగాలని తదనుగుణంగా తన వంతు సహకారం అందించేందుకు ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని సుంకిరెడ్డి రాఘువేందర్ రెడ్డి తెలిపారు. అడిగిన



వెంటనే సుంకిరెడ్డి రాఘువేందర్ రెడ్డి స్పందించి, సహాయ సహకారాలు అందిస్తున్నారని, గతంలో విద్యార్థులకు వాష్ రూమ్స్ విషయంపై స్పందించి వెంటనే ఒక లక్ష రూపాయలతో వాటికి మరమత్తులు చేయించారని కళాశాల ప్రిన్సిపాల్ స్వర్ణ రత్నం తెలిపారు. విద్యార్థులు అడిగిన వెంటనే ఉచితంగా ల్యాప్టాప్ లను అందించి అన్ని విధాలుగా మా పాఠశాలను సహాయ, సహకారాలు అందిస్తూ మా విద్యార్థులను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తున్నారని,

వారికి మా పాఠశాల ఉపాధ్యాయుల బృందం, విద్యార్థుల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మురళితో పాటు సీనియర్ నాయకులు దశరథ్ నాయక్, లాలూ నాయక్, నర్సింగ్, రమేష్, రఘు, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు కొండల్ యాదవ్, రమేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ ఇంజనీరింగ్ పీజీ విద్యార్థులకు పెండింగ్లో ఉన్న బకాయిలు విడుదల చేయాలి

**-విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్పందించి పెండింగ్లో ఉన్న బకాయిలు విడుదల చేయాలి**

**-యువగలం పాదయాత్రలో ఇచ్చిన హామీ జీవో నెంబర్ 77 రద్దు చేయాలి**

**అనంతపురం, జూలై 03(క్రైమ్ మిర్రర్):** కళ్యాణ్ దుర్గం పట్టణం: రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ ఇంజనీరింగ్ పీజీ చదువుతున్న విద్యార్థులకు పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ వసతి దీవెన డబ్బులు విడుదల చేయాలని, యువగలం పాదయాత్రలో నారా లోకేష్ ఇచ్చిన హామీ జీవో నెంబర్ 77 రద్దు చేయాలని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పాత సమయాన్ని కొనసాగించాలని ఈరోజు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా కళ్యాణ్ దుర్గం పట్టణంలో ఆర్డిఓ కార్యాలయం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వందలాదిమంది విద్యార్థులతో ధర్నా కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి హనుమంతురాయుడు కుల్లాయిస్వామి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ ఇంజనీరింగ్ పీజీ చదువుతున్న విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ వసతి దీవెన ప్రభుత్వం నుంచి అందక కోర్సు పూర్తి చేసుకున్న ఉద్యోగాలకు వెళ్తున్న సర్టిఫికెట్లు లేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితి రాష్ట్రంలో ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 6400 కోట్లు ఫీజు రియంబర్స్మెంట్ వసతి దీవెన బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.కోర్స్ పూర్తిచేసుకున్న పై చదువులకు వెళ్లలేక ఉద్యోగాలకు వెళ్లలేక విద్యార్థులు చిన్నాచితకా పనులు చేసుకుంటున్న పరిస్థితి ఈ రాష్ట్రంలో ఉందని వినూత్నంగా నిరసన తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం అక్టోబర్ నెలలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మా ప్రభుత్వం ఫీజు నెంబర్స్మెంటు వసతి దీవెన బకాయిలు చెల్లిస్తామని పేపర్ ప్రకటన ఇచ్చినప్పటికీ విద్యాసంస్థల యాజమాన్యులు ఆ ప్రకటనలు చేస్తూ రాష్ట్ర బడ్జెట్లో డబ్బులు ప్రకటించినప్పటికీ నేటికీ విద్యార్థుల ఖాతాలలో జమ కాక కళాశాలకు వెళ్తే సర్టిఫికెట్లు యాజమాన్యాలు ఇవ్వకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.కోర్స్ పూర్తిచేసుకుని ఉద్యోగం వచ్చినప్పటికీ సర్టిఫికెట్లు లేక చేతికి వచ్చిన ఉద్యోగం వెళ్లిపోయిందని బాధతో ఈ రాష్ట్రంలో నిరుద్యోగులు ఆత్మహత్యలు వైపు వెళ్తా ఉన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విద్యార్థుల కష్టాలు తీర్చి 6400 కోట్ల బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చినటువంటి హామీను మరిచిపోయి విద్యార్థుల ఇబ్బందులు గుర్తించుకోకుండా అధికారంలోకి వచ్చిన ఏడాది పాలన బాగా జరిగిందంటూ సంబరాలు చేసుకుంటున్నారు కానీ విద్యార్థుల కష్టాలు ఆలోచించడం లేదని మండిపడ్డారు. అదేవిధంగా ఎన్నికలలో ప్రధాన హామీగా ఉన్న పీజీ విద్యార్థులకు ఇచ్చిన జీవో నెంబర్ 77 రద్దు చేస్తామన్న హామీని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 77వ పేద మధ్య తరగతి విద్యార్థులు ఉన్నత చదువులు చదవలేక దూరమవుతున్న పరిస్థితి రాష్ట్రంలో ఉందన్నారు. ఈ సమస్యపైన జులై 11వ తేదీన కలెక్టరేట్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు తదనంతరం రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థుల సమీకరించి చలో సీఎం కార్యాలయం పిలుపునిస్తామని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.. ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి ఆంజనేయులు జిల్లా ఆఫీస్ బేరర్స్ వెంకట్ నాయక్ మంజునాథ్ నియోజకవర్గ నాయకులు మౌళి మౌనిక ఐశ్వర్య నవీన్ పవన్ మురళి పండు అఖిల్ మోహన్ అజయ్ జగ్గు మను తదితరులు పాల్గొన్నారు.








# మాడుగులపల్లి మండల ఎరువుల దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు

**ప్రభుత్వ నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవు**

**జిల్లా వ్యవసాయ అధికారి పాల్వాయి శ్రవణ్ కుమార్**

**క్రైమ్ మిర్రర్ ప్రతినిధి,మాడుగులపల్లి:** ఎమ్మార్పీ ధర కంటే అధికంగా ఎరువులు విక్రయించిన, ప్రభుత్వ నియమ, నిబంధనలు పాటించకుండా ఉన్న డీలర్ల పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయాధికారి పాల్వాయి శ్రవణ్ కుమార్ సూచించారు. నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలను గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించిన ఆయన మాట్లాడుతూ... రైతులు ఎరువులు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా ఆధార్ కార్డు తీసుకురావాలని తెలిపారు. డీలర్లు ఈ-పాస్ యంత్రం ద్వారా మాత్రమే విక్రయాలుచేయాలన్నారు.ఎమ్మార్పీ ధర కంటే అధికంగా ఎరువులు విక్రయిస్తే సంబంధిత డీలర్లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. మండలంలో యూరియా సరిపడినంత నిల్వలు ఉన్నాయని తెలిపారు. రైతులు అవసరానికి తగ్గట్టుగా మాత్రమే యూరియాను కొనుగోలు చేయాలని సూచించారు.డీలర్లు నాణ్యమైన విత్తనాలు రైతులకు అందించాలని, నాసిరకం విత్తనాలు విక్రయించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని విత్తనాలు కొనుగోలు చేసే ప్రతి రైతు రసీదు తప్పనిసరిగా తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. ఈ తనిఖీ కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ అధికారి ఎం. శివరాం కుమార్, డీలర్లు, రైతులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు...

**కేశంపేట,(క్రైమ్ మిర్రర్):** అర్హులైన నిరుపేదలందరికీ ప్రభుత్వం దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బీస కరుణాకర్ రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని తొమ్మిది రేకుల గ్రామంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి నిర్మాణ దశలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ... నిరుపేదల సొంత ఇంటి కల కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందన్నారు. గ్రామంలో 14 మంది లబ్ధిదారులను గుర్తించగా 10 మంది లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణం చేపడుతున్నట్టు తెలిపారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో అర్హులైన లబ్ధిదారులను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల బీసీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ గుత్తి శేఖర్, నాయకులు గుత్తి చంద్రయ్య, కల్వకోలు నిరంజన్, చిట్టి రెడ్డి రాంరెడ్డి,ఆలూరు శ్రీనివాస్ రెడ్డి, పుట్నాల మహాలింగం , లాలమోని పాండు, కానుగుల చెన్నయ్య,పోగుల నర్సింలు,బత్తిన చెన్నయ్య పాల్గొన్నారు.



# ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో ఐక్యత ఫౌండేషన్, శంకర నేత్రాలయ చెన్నై వారి సంయుక్త ఆధ్వర్యంలో కల్వకుర్తి పట్టణ కేంద్రంలోని సి కె ఆర్ ఫంక్షన్ హాల్ లో జులై 05వ తేదీ శనివారం నుండి 13వ తేదీ ఆదివారం వరకు నిర్వహించబోయే ఉచిత కంటి వైద్య శిబిరాన్ని కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సూచించారు. ప్రతి రోజు ఉదయం 09:00 గం.ల నుండి మధ్యాహ్నం 01:00 గం.ల కంటి పరీక్షలు నిర్వహిస్తారని, కంటి శుక్లాలకు ఉచితంగా ఆపరేషన్ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# ఐకమత్యంతో పనిచేస్తూ రాజీవ్ గృహకల్ప అభివృద్ధికి నూతన కార్యవర్గ సభ్యులు పనిచేయాలి..

**బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**

**కుత్బుల్లాపూర్, జూలై 03 (క్రైమ్ మిర్రర్) :** ఐక్యమత్యంతో పనిచేస్తూ రాజీవ్ గృహకల్ప అభివృద్ధికి నూతన కార్యవర్గ సభ్యులు పనిచేయాలని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద అన్నారు. కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద బాచుపల్లి టు బి.హెచ్.కే - ఏడవ బ్లాక్ నూతన కార్యవర్గ కమిటీ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు.అనంతరం వారు మాట్లాడుతూ రాజీవ్ గృహకల్ప లోని లబ్ధిదారుల సమస్యలు, బాగోగులను తెలుసుకుంటూ ఐకమత్యంతో రాజీవ్ గృహకల్పను అభివృద్ధి చేసుకునే విధంగా నూతన కార్యవర్గ సభ్యులు కృషి చేయాలన్నారు. రాజీవ్ గృహకల్పలో సమస్యల పరిష్కారానికి నూతన కార్యవర్గ సభ్యులకు నా మద్దతు ఎప్పుడూ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షులు దుర్గాప్రసాద్, ముఖ్య సలహాదారులు మద్దెల సత్యనారాయణ, సలహాదారులు భాస్కరాచారి, ప్రధాన కార్యదర్శి సత్యవతి, కోశాధికారి మోహన్, వర్కింగ్ ప్రెసిడెంట్ రజిత, సంయుక్త కార్యదర్శి రామారావు, ఉపాధ్యక్షులు సజ్జు, కార్యనిర్వా కార్యదర్శి సైదులు తదితరులు పాల్గొన్నారు.



# వరద ఉధృతి అంచనాలను సమర్థవంతంగా అందించాలి.... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**మున్నేరు నది ఖమ్మం నగరానికి ప్రమాద హెచ్చరికల ఎస్.ఓ.పి. సిద్ధం**

**3 నెలల పాటు నీటి వనరుల రిపోర్టింగ్ షెడ్యూల్ తయారు చేయాలి**



**ఖమ్మం ( క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** వరద ఉధృతి అంచనాలను సమర్థవంతంగా అందించాలని, ఆ దిశగా పటిష్ట వ్యవస్థను జిల్లాలో ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్, తన క్యాంపు కార్యాలయంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి విపత్తుల సన్నద్ధతపై సంబంధిత అధికారులతో గురువారం సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ విపత్తుల గురించి మనకు ఎంత త్వరగా తెలిస్తే అంత త్వరగా ప్రజల సంరక్షణకు చర్యలు తీసుకోవచ్చని అన్నారు. వరద అంచనా వ్యవస్థ కట్టుదిట్టంగా పని చేయాలని, నీటి వనరుల్లో నీటి నిల్వలు, పైన ఉన్న మహబూబాబాద్, వరంగల్ జిల్లాలలో కురిసే వర్షాలు, వస్తున్న వరద వివరాలను నీటి పారుదల శాఖ అధికారులు రెగ్యులర్ గా మానిటర్ చేయాలని అన్నారు. భద్రాచలంలో వరద ఉధృతి సంబంధించి పకడ్బందీ వ్యవస్థ ఉందని, భద్రాచలం వద్ద వరద వివరాలు ప్రతి గంటకు తెలుస్తాయని, ఆ దిశగా ఖమ్మం జిల్లాలో వ్యవస్థ ఏర్పాటు చేయాలని, వరద ఉధృతి ఎప్పటికప్పుడు సమర్థవంతంగా అంచనా వేయాలని అన్నారు. తీర్థాల, మున్నేరు, ఆకేరు, తదితర వాటి వద్ద నీటి ప్రవాహం, నీటి నిల్వ ఎప్పటికప్పుడు మానిటర్ చేయాలని అన్నారు. జిల్లాలో అవసరమైన చోట వాటర్ గేజ్ ఏర్పాటు చేయాలని అన్నారు. గత వరదలను దృష్టిలో ఉంచుకొని మన జిల్లాకు వరద ఎంత వస్తుంది అనే సమాచారం ముందుగానే అందేలా చూడాలని, దీనికి సంబంధించి బాధ్యతలను నీటిపారుదల శాఖకు అప్పగిస్తూ మెమో జారీ చేయాలని అన్నారు.జిల్లాలో ఉన్న నీటిపారుదల శాఖ ఇంజనీర్లు, రెవెన్యూ అధికారులతో వాట్సాప్ గ్రూప్ తయారు చేసి, ప్రతి నీటి వనరుల పరిస్థితులు ఎప్పటికప్పుడు అప్ డేట్ చేయాలని అన్నారు. వాటర్ గేజ్ జిల్లాలో ఎక్కడ పెడ్తారు వంటి వివరాలను, రాబోయే 3 నెలల పాటు రిపోర్టింగ్ షెడ్యూల్ సిద్ధం చేసి సోమవారం నాటికి అందించాలని కలెక్టర్ ఆదేశించారు.విపత్తుల సమయంలో ప్రజలకు కమ్యూనికేషన్ చాలా వేగంగా జరగాలని అన్నారు. మున్నేరు నది ఖమ్మం నగరానికి మొదటి, రెండవ, మూడవ ప్రమాద హెచ్చరికలు ఎప్పుడు జారీ చేయాలి, ఏ హెచ్చరిక సమయంలో ఏ ప్రాంతాలు ముంపుకు గురవుతాయి, ఎటువంటి చర్యలు తీసుకోవాలో ఎస్.ఓ.పి. సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం అర్బన్, రూరల్ ప్రాంతాలలో వరద విపత్తు నిర్వహణ బాధ్యత అధికంగా రెవెన్యూ వ్యవస్థపై ఉంటుందని, అధికారులు పూర్తి స్థాయిలో సన్నద్ధంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఉన్న నీటి వనరులను పరిశీలించి తెగిపోకుండా అవసరమైన ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ ఎస్.ఇ. ఎం. వెంకటేశ్వర్లు, ముఖ్య ప్రణాళిక అధికారి ఏ. శ్రీనివాస్, జిల్లా ఇర్రిగేషన్ అధికారి వెంకట్రాం, ఖమ్మం ఆర్డిఓ జి. నరసింహారావు, ఇర్రిగేషన్ డి.ఇ.లు, ఖమ్మం అర్బన్, రూరల్ తహసిల్దార్ లు సైదులు, రాంప్రసాద్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విపత్కర సమయాల్లో ప్రజలకు అండగా నిలబడాలి

- **ఎస్పీ రోహిత్ రాజు**
- **ఐదు డి డి ఆర్ ఎఫ్ బృందాలు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటాయి.**



**భద్రాద్రి కొత్తగూడెం జులై 03:** రాబోయే వర్షాల దృష్ట్యా సంభవించే వరదలలో ప్రమాదవశాత్తు చిక్కుకున్న భాదితులను రక్షించడానికి జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 05 డీడీఆర్ఎఫ్ బృందాలు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటాయని ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. అత్యవసర సమయాల్లో ప్రజలకు అందుబాటులో ఉండేందుకు వీలుగా అన్ని శాఖలతో సమన్వయం పాటిస్తూ ముందుకెళ్తున్నామని తెలిపారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా అగ్నిమాపక శాఖ అధికారులు మరియు 6వ బెటాలియన్ టీజీఎస్పి అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని ఎలాంటి విపత్కర పరిస్థితులనైనా ఎదుర్కోవడానికి ప్రత్యేకంగా శిక్షణను పొందిన డిడిఆర్ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉన్నాయని ఈ సందర్భంగా తెలియజేశారు. ముఖ్యంగా గోదావరి నది వరదలు సంభవించినప్పుడు నదీ పరివాహక ప్రాంతాలలో నివసించే లోతట్టు ప్రాంత ప్రజలను సంరక్షించడానికి ఈ బృందాలు ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని తెలియజేశారు. రెస్క్యూ సమయంలో అవసరమయ్యే లైవ్ జాకెట్స్, లైఫ్ బాయ్ రింగ్స్, బోట్ పెడల్స్, రోప్స్ మరియు ఇతర సామాగ్రి మొత్తాన్ని ఈ బృందాలకు సమకూర్చడం జరిగిందన్నారు. జిల్లాలో ఏ ప్రాంతంలో ఎలాంటి విపత్తు ఎదురైనా అక్కడి బాధితులను సంరక్షించేందుకు సమన్వయంతో అన్ని శాఖల అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. రాబోయే భారీ వర్షాల దృష్ట్యా లోతట్టు ప్రాంత ప్రజలు కూడా ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విపత్కర సమయాల్లో డయల్ 100 నకు ఫోన్ చేసి పోలీస్ వారి సేవలను వినియోగించుకోవాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ నరేందర్, జిల్లా అగ్నిమాపక శాఖాధికారి క్రాంతి కుమార్, 6వ బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ శ్రీనివాస్, ఆపరేషన్స్ ఆర్ఐ రవి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామ్ చందర్ రావుకు శుభాకాంక్షలు తెలిపిన కుమార్ యాదవ్

**కూకట్ పల్లి, జులై 03 (క్రైమ్ మిర్రర్) :** బిజెపి నూతన రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన మాజీ ఎమ్మెల్సీ ఎం రామచంద్ర రావు ని వారి నివాసంలో బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ రామ్ చందర్ రావు సుదీర్ఘ కాలం పాటు రాజకీయాలలో ఉండి తనకంటూ ఒక ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించుకున్నారని అన్నారు. ఉస్మానియా విద్యార్థి నాయకుడిగా విద్యారంగ సమస్యలపై అనేక పోరాటాలు చేసి లాటి తూటాలను ఎదుర్కొని నిలబడ్డ నిక్కర్సైన నాయకుడు రామచందర్ రావు అన్నారు. ఒకదీ ఎక్కువ విప్లవ విద్యార్థి సంఘాలు మరొకరికు నక్సలైట్ల ఎదురుదెబ్బలను సైతం తట్టుకొని తన జీవితం దేశం కోసం అర్పితం అంటూ ఎంతటి త్యాగానికైనా సిద్ధమైనటువంటి వ్యక్తి రామచందర్ రావు అన్నారు. ఇలా అనేక ఉద్యమాలు సాగించి భారతీయ జనతా పార్టీ ఎదుగుదలకు క్రియాశీలకంగా పనిచేస్తూ ఎమ్మెల్సీగా గెలిచి తెలంగాణలో ఉన్న యువత సమస్యలపై అసెంబ్లీలో గలమెత్తడు, అలాగే న్యాయవాదిగా కూడా పార్టీ కార్యకర్తలకు అండదండగా నిలిచి పార్టీ కోసం పని చేసిన వ్యక్తి రాష్ట్ర అధ్యక్షుడు అవడం సంతోషకరమన్నారు.

## జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ సినిమా హరిహర వీరమల్లు ట్రైలర్ రిలీజ్ వేడుకలు

### పాల్గొన్న జనసేన నేత ముమ్మారెడ్డి ప్రేమ కుమార్



**కూకట్ పల్లి, జులై 03 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని విమల్ థియేటర్ లో ప్రదర్శించిన హరిహర వీరమల్లు ట్రైలర్ కార్యక్రమానికి కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ తో కలసి జన జనసేన నాయకులు పవన్ కళ్యాణ్ అభిమానులు వీక్షించారు.

## కూకట్ పల్లి నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

### టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్



**కూకట్ పల్లి, జులై 03 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. గురువారం కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ను టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ మూసాపేట్ లోని ఆయన కార్యాలయంలో కలిశారు. నియోజకవర్గ సమస్యలను ప్రస్తావించారు. జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. వర్షాకాలం వరదలను దృష్టిలో పెట్టుకొని తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా అధికారులను ఆదేశించాలని సూచించారు.

# నాలా అక్రమణాలను ఎట్టి పరిస్థితిలో ఉపేక్షించేది లేదు

### బాలానగర్ లో పర్యటించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్



**బాలానగర్, జులై 03 (క్రైమ్ మిర్రర్) :** హైడ్రా కమిషనర్ రంగనాథ్ అధికారుల బృందంతో కలిసి గురువారం బాలానగర్ లో పర్యటించారు. మొదట కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి హైడ్రా కమిషనర్ రంగనాథ్ కు స్వాగతం పలికాడు. బాలానగర్ కాంగ్రెస్ నాయకులతో కలిసి వినాయకనగర్ కాలనీ లోని గడ్డి చేను స్థలాన్ని అనుకుని ఉన్న నాలాను పరిశీలించారు. నాలాను పరిశీలించడానికి వెల్లే దారిని గేట్లు వేసి తాళాలు వేయడంతో స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గేటుకు వేసిన తాళంను పగలగొట్టండని రంగనాథ్ అధికారులను ఆదేశించారు. ఆనంద్ రెడ్డి అనే వ్యక్తి హుటాహుటిన వచ్చాడు. గేటుకు తాళం వేయడం సరికాదని హెచ్చరించాడు. తాలాలు తీసి లోపలికి వెళ్ళి నాలాను కబ్జా చేసిన దాన్ని గమనించారు. నాలా అడ్డం ఎంత ఉండాలో మొత్తం లెక్కల ప్రకారం చూసి ఆక్రమణలను తొలగించాలని ఆదేశించారు. గడ్డి చేనులో పోసిన మట్టిని మొత్తం తీసి వేయాలని, వినాయకనగర్ గడ్డి చేను నాలా ఆక్రమణ కారణంగా ముంపునకు గురవుతున్న ప్రాంతాలు, కాలనీలు ఏమిటని అడిగారు. అక్కడి నుండి కళ్యాణినగర్ చివరి ప్రాంతాలను సందర్శించాడు. నాలా మొట్ట మొదటి నుండి ప్రవహిస్తున్న తీరును పరిశీలించారు. స్థానిక ప్రజలు, నేతలు భారీ వర్షాలకు వరద నీటితో ముంపునకు గురయ్యే మొదటిది కళ్యాణినగర అనివివరించారు. సాయినగర్ లోని సాయిబాబా ఆలయం వద్ద కూడా నాలా ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ నాలా ఉన్న ప్రాంతం ఎక్కడైతే ఖాళీ స్థలం ఉందో మొదట అక్కడ ఆక్రమణలను తక్షణే తొలగిస్తామని అన్నారు. నాలా లోపల స్టీల్ట్ ను సైతం మొదట తొలగించాల్సిన అవసరం ఉందన్నారు. వారం రోజుల్లో స్థానిక కాలనీ ప్రజలతో సమావేశం ఏర్పాటు చేస్తామనున్నారు. డ్రోన్ కెమెరాతో నాలా మొత్తం పొడవునా విడియో తీసి చిత్రీకరిస్తామని అన్నారు. నాలా ఆక్రమణలు మాత్రం ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేనిది స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో హైడ్రా అధికారులు, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి, పులి శ్రీకాంత్ పటేల్, పులి శివ కుమార్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొండకింది పుష్పారెడ్డి, ఫిషర్మెన్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల నరేందర్ ముదిరాజ్, మేడ్చల్ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మదన్ మోహన్, జెల్లా శివ, తదితరులు పాల్గొన్నారు.

# బాలానగర్ లో నాలాలను పరిశీలించిన హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్



### నాలాలపై ఉన్న ఆక్రమణలను తొలగించి వరదల నుండి విముక్తి కలిగించండి

### టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

**కూకట్ పల్లి, జులై 03 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని నాలా ఆక్రమణల గురించి టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ఫిర్యాదులు చేయగా హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ నాలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా గురువారం హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ నాలాలపై ఆక్రమణలను ఎట్టి పరిస్థితుల్లో తొలగించి కళ్యాణ్ నగర్, రాజు కాలనీ, ఫతే నగర్ వాసులకి వరదల నుంచి విముక్తి కలిగించాలి టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం డిమాండ్. కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ నాలను పరిశీలించిన హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ బాలానగర్ నాలా ఆక్రమణల గురించి టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ఫిర్యాదులు చేయగా ఏవీ రంగనాథ్ గురువారం క్షేత్ర స్థాయిలో కళ్యాణి నగర్, సాయి నగర్, వినాయక్ నగర్, చెరబండ రాజు నగర్ లలో పర్యటించి ఏవీ రంగనాథ్ తక్షణం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సత్యం శ్రీరంగం గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు పెద్ద ఎత్తున చెరువులు, నాళాలు కబ్జాలను ప్రొత్సహిచిందని, వర్షాల కారణంగా జన జీవనం అతలాకుతలం అయిందని, గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్న చర్యలు చేపట్టలేరని అప్పటి మున్సిపల్ శాఖ మాత్యులు కేటీర్, కలెక్టర్, కమిషనర్ కు ఎన్ని సార్లు వినతి పత్రాలు ఇచ్చినా పట్టించుకోలేదన్నారు. బాలానగర్ నాలా ఆక్రమణలు అన్ని క్లియర్ చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ నాలా వల్ల ఇళ్లలోకి నీళ్లు చేరి కళ్యాణ్ నగర్, చెరబండ రాజు కాలనీ, రాజు కాలనీ, వినాయక్ నగర్ మునిగిపోతున్నాయి అని గతంలో బిఆర్ఎస్ హయాంలో అనేక సార్లు ఫిర్యాదులు చేసిన పట్టించు కోలేదు అని రంగనాథ్ ఇప్పుడైనా సరే సామాన్య ప్రజలకు న్యాయం చేసి, నాళాల పై కబ్జాలు చేసిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్పా రెడ్డి, డివిజన్ అధ్యక్షులు మధు గౌడ్, పులి శ్రీకాంత్ పటేల్, ఎ. బ్లాక్ ఉపాధ్యక్షుడు యుగంధర్ రెడ్డి, ఆకుల నరేందర్, పులి శివకుమార్ గౌడ్, మధు మోహన్, భరత్, కల్యాణ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు యూసఫ్ భాయ్, మహిళా అధ్యక్షురాలు రేణుక, మహేందర్, శేఖర్ గజానంద్, జల్లా శివ, సాయి భారతి, రవి గౌడ్, సదా గౌడ్, శ్రీకాంత్ గౌడ్, రామ్మోహన్, అనిల్, సత్యపాల్, కాలనీ వాసులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు